# మనం వరంగల్
## ఉమ్మడి జిల్లా అనుబంధం

శుక్రవారం, ఆగస్టు 25 2023 | పేజీలు




# అభివృద్ధికి కేరాఫ్ వరంగల్ తూర్పు

**-ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి కేటీఆర్ ఆశీస్సులతో గొప్పగా అభివృద్ధి**
**ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**



**వరంగల్, ఆగస్టు 24, మనం న్యూస్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 33 వ డివిజన్ ను గొప్పగా అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు అభివృద్ధి శంకుస్థాపన పనులలో బాగంగా శాంతినగర్, సాకరాశికుంటా పోచమ్మ దేవాలయాన్ని దర్శించుకుని పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి పోచమ్మ దేవాలయ సమీపంలో కార్పొరేటర్ ముష్కమల్ల అరుణ సుధాకర్ ఆధ్వర్యంలో 2 కోట్ల 60 లక్షల నిధులతో సిసి రోడ్లు, డ్రైనేజీ, ఇతర అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ డివిజన్ల వారిగా పెద్దఎత్తున నిధులు కేటాయించి నియోజకవర్గాన్ని గొప్పగా అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే నరేందర్ అన్నారు. 33 వ డివిజన్ ను మునుపెన్నడూ లేని విదంగా సుందరంగా తిర్చిదిద్దామని తాను మేయర్ గా ఎమ్మెల్యే గా 33 వ డివిజన్ ను అభివృద్ధిలో ముందుంచామని నేడు 2 కోట్ల 60 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు.అభివృద్ధి లో ముందు ఉంచడమే కాకుండా డివిజన్ కు పెద్ద పీట వేస్తానన్నారు కేసీఆర్ సంక్షేమ ఫలాలను ఇంటింటికి అందింస్తామని రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని బలపరిచి తనని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే డివిజన్ ప్రజలను కోరారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ 33 వ డివిజన్ అధ్యక్షులు మిరిపెల్లి వినయ్ జన్మదిన సందర్భంగా వేడుకలకు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.కార్పొరేటర్ ముష్కమల్ల అరుణ సుధాకర్, డివిజన్ అధ్యక్షులు వినయ్, వద్దే కోటేశ్వర, రాముల భిక్షపతి, పశికంటి రాజు, సురేష్, రాజు గడ్డం, వనం శ్యామ్, సతీష్, పాల్గొన్నారు.

### కిట్స్ వరంగల్ లో జీవన నైపుణ్యాల

# పెంపుదల పై ఇంటరాక్టివ్ సెషన్



**వరంగల్, ఆగస్టు 24, మనం న్యూస్ :** కిట్స్ వరంగల్ బిటెక్ విద్యార్థుల కోసం జీవన నైపుణ్యాల పెంపుదల, మంచి ఆరోగ్యం కోసం యోగా అభ్యాసం" అనే అంశంపై స్టూడెంట్ ఇంటరాక్టివ్ సెషన్‌లు 5 వేదికలలో నిర్వహించింది. కిట్స్ వరంగల్ మొదటి సంవత్సరం బిటెక్ విద్యార్థుల కోసం జీవన నైపుణ్యాల పెంపుదల, "మంచి ఆరోగ్యం కోసం యోగా అభ్యాసం" అనే అంశంపై స్టూడెంట్ ఇంటరాక్టివ్ సెషన్‌లను 2023 ఆగస్టు 24 గురువారం ఆడిటోరియం, సిల్వర్ జూబ్లీ సెమినార్ హాల్, మెకానికల్ ఇంజనీరింగ్ సెమినార్ హాల్, న్యూ సెమినార్ హాల్ అండ్ సివిల్ సెమినార్ హాల్ వంటి 5 వేదికలలో స్టూడెంట్ ఇండక్షన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించింది అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కిట్స్ కళాశాల యాజమాన్యం, ఫార్మర్ రాజ్య సభ ఎంపి., కిట్స్ వరంగల్ చైర్మన్ కెప్టెన్ వి లక్ష్మీకాంత రావు, కోశాధికారి పి నారాయణ రెడ్డి, అదనపు కార్యదర్శి, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, అధ్యాపకులు, సిబ్బందిని ఇట్టి ప్రోగ్రాం ను నిష్ణాతులైన అధ్యాపకులచే నిర్వహించి నందుకు అభినందించారు. ఈ సందర్భంగా కిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి మాట్లాడుతూ 20 ఇంటరాక్టివ్ సెషన్ల్లు బిటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులు వారి బలాలు, బలహీనతల గురించి చర్చించారు. -మిగతా 2లో

# మీసేవ నిర్వాహకులకు భరోసా ఏదీ




**పరకాల, ఆగస్టు 22, మనం న్యూస్ :** వినియోగదారుల సౌకర్యార్థం కొరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఆనాటి ముఖ్యమంత్రులు మొదటగా ఈ సేవలను ప్రారంభించగా వినియోగదారుల సౌకర్యార్థం మెరుగుగా ఉన్నదనే అభిప్రాయానికి వచ్చి మీ సేవా పౌర సేవా కేంద్రాలను ప్రారంభించడం జరిగింది .తొలుత అతి తక్కువ సేవా కేంద్రాలతో తక్కువ సర్వీసులతో ప్రారంభమైన మీ సేవా, నేడు 500 పైచిలుకు సర్వీసులతో మరియు టిఎస్ ఆన్లైన్ టిఎస్ టిఎస్ లతో కలిపి 4,500 పైగా మీ సేవ కేంద్రాలు నేడు తెలంగాణ రాష్ట్రంలో వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పనిచేస్తున్నాయి కులం ఆదాయం నివాసం పహాని ఆర్ ఓ ఆర్ బర్త్ సర్టిఫికెట్ డెత్ సర్టిఫికెట్ రేషన్ కార్డ్ కరెంటు మీటర్ కొత్త కనెక్షన్ ఇలా చెప్పుకుంటే పోతే మొత్తంగా మూడు వందల యాభై సర్వీసులను కలుపుకొని పోతూ తెలంగాణలోనే కాకుండా భారతదేశంలో కూడా నంబర్ వన్ పౌర సేవ కేంద్రం గా -మిగతా 2లో




27న క్రిస్ట్ వర్షిప్ సెంటర్ దుబాయిలో ప్రసంగించనున్న షెరోన్ షెకీనా గ్లోరీ కాలేబ్

## మీసేవ నిర్వాహకులకు భరోసా ఏదీ

**మొదటి పేజీ తరువాయి.....** కొనసాగుతున్నది అటువంటి మీసేవ నిర్వాహకుని జీవనశైలి నేడు దైనందిక స్థితిలో ఉందని మీసేవ నిర్వాహకులు వాపోతున్నారు మీ సేవా కేంద్రం గతంలో నలుగురికి ఉపాధి కల్పించే కేంద్రంగా ఉన్నటువంటి పరిస్థితి నేడు కనుమరుగయ్యింది అని అన్నారు ఆ ఒక్క మీసేవ నిర్వాహకుడు బతకడం గగనంగా మారిందని చాలీచాలని కమీషన్ల తో జీవనం కొనసాగిస్తున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పేరుకే ఆడంబరం లోన అయోమయంగా ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు గతంలో రైతులకు రుణాలు ఇచ్చే క్రమంలో పహాని ఆర్ ఓ ఆర్ లాంటి పత్రాలు మీ సేవ ద్వారానే నడిచేవి పహాని ఆర్ ఓ ఆర్ మీసేవ నుండి తీసేసి ధరణి లో ఆన్లైన్ చేయడం వలన మీసేవ నిర్వాహకుల పరిస్థితి మరింత దినస్థితికి చేరుకుంది పేరుకే మీసేవ ప్రభుత్వ సర్వీసులు అందించే సేవ అన్నట్టు బ్రతుకు జీవుడా అన్నట్టు జీవనం కొనసాగిస్తున్నామని వారు గోడు వెళ్ళబుచుకుంటున్నారు మీసేవ నిర్వాహకులు సంబరంగా నిర్వహించినటువంటి ఒకానొక సమావేశంలో మన తెలంగాణ ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ముఖ్యఅతిథిగా విచ్చేసి సామాజిక ఇంజనీర్లు మీసేవ ఆపరేటర్లు అని ప్రశంసించారని అన్నారు వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మీసేవ ప్రధాన పాత్ర పోషిస్తుంది అన్ని రంగాలకు ప్రభుత్వం సహాయం అందించే దిశగా చేస్తున్నది మీసేవ నిర్వాహకులను కూడా ప్రభుత్వం ఆదుకుంటుందని ఎదురుచూస్తున్నారు మీసేవ నిర్వహకుల బ్రతుకు ఒక భరోసా కల్పించే కనీస వేతనం అందించే దిశగా ప్రభుత్వం ఆదుకోవాలని మీసేవ నిర్వాహకులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు

## కిట్స్ వరంగల్ లో జీవన నైపుణ్యాల పెంపుదల పై ఇంటరాక్టివ్ సెషన్



**మొదటి పేజీ తరువాయి....** ఆత్మవిశ్వాసం, దృఢమైన ఆత్మగౌరవం, ప్రతిభ సముపార్జన, సృజనాత్మకత, స్వీయ ప్రేరణ, దృఢ సంకల్ప శక్తి విద్యార్థి సంఘానికి బలాలు, బలహీనతలు కోపం, సిగ్గు, సోమరితనం, అందరిపై నమ్మకం, సున్నితత్వం, భయం, ఉద్రిక్తత, న్యూనత కాంప్లెక్స్, భవిష్యత్తు గురించి అభద్రత, మనశ్శాంతి లేకపోవడం, బహిరంగంగా మాట్లాడకపోవడం, శ్రద్ధ, జ్ఞాపకశక్తి లేకపోవడం ఈ లక్షణాలను ఏకాగ్రత, మెరుగైన జ్ఞాపకశక్తి ద్వారా బలహీనతలను అధిగమించవచ్చు. నిత్యం యోగా సాధన ద్వారా ఇది సాధ్యమవుతుంది. గతేడాది అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా 198 దేశాలు పాల్గొన్నాయి. యోగా యొక్క రెగ్యులర్ అభ్యాసం రోగనిరోధక శక్తిని పెంచుతుంది, ఇది నేటి యువ వర్ధమాన ఇంజనీర్లకు జీవనశైలి వ్యాధులను ఎదుర్కోవడంలో సహాయపడుతుంది. సాధారణీకరించిన ఆందోళన రుగ్మత, సామాజిక ఆందోళన, కొన్ని భయాలు, నిద్రలేమిని తగ్గించడం ద్వారా విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కూడా యోగా సహాయపడుతుంది. నిద్రలేమి మెదడు పనిచేయకపోవడానికి దారితీస్తుంది, ఇది క్లిష్టమైన ఆలోచనా సామర్థ్యాలను ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. చివరగా ప్రతీ విద్యార్థి చక్కని యోగా ప్రొఫైల్‌ను క్రమశిక్షణ తో ఆచరించాలి. హై ప్రొఫైల్ అవకాశాలను పొందేందుకు మంచి కమ్యూనికేషన్ బేస్, కార్పొరేట్ కాంటాక్ట్ బేస్ తమ నిత్య జీవితంలో ఇనుమడింప చేసుకోవాలి అని కూడా అతను నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో డీన్ అకడమిక్ అఫైర్స్ ప్రొఫెసర్ వి రాజగోపాల్, వివిధ విభాగాల విభాగాధిపతులు వరుసగా డా ఎం శ్రీకాంత్, డాక్టర్ ఎం రాజు, డాక్టర్ డి ప్రభాకరా చారి, డాక్టర్ కె శివశంకర్, ఎస్ఐపీ కన్వీనర్లు డాక్టర్ పి ప్రభాకర్ రావు, డాక్టర్ ఆర్ శ్రీకాంత్, రిసోర్స్ పర్సన్లు ప్రొఫెసర్ కె వేణుమాధవ్, డాక్టర్ ఎం శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ టి మధుకర్ రెడ్డి, డాక్టర్ పి నాగార్జున రెడ్డి, డాక్టర్ బి రఘురాం, డాక్టర్ పి శ్రీనివాస్ రావు, డాక్టర్ డి ప్రవీణ, డాక్టర్ జి శ్రీధర్, డాక్టర్ ఎన్ రాజిరెడ్డి, డాక్టర్ ఎం గోపీకృష్ణ, డాక్టర్ వి సునీల్ కుమార్, డాక్టర్ బంటీ రాణి రాయ్, డాక్టర్ బి యాకయ్య, డాక్టర్ ఎఎన్ మల్లిక, డాక్టర్ మాధవి లత, డాక్టర్ ప్రశాంత్ వైద్య, 875 మంది విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా యేసుక్రీస్తు సీయోను మినిస్ట్రీస్ 22వ వార్షికోత్సవం





**-ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ సంగాల పాల్సన్ రాజ్, గోపు జయప్రకాష్**
**-చక్కని వాక్యోపదేశం అందించిన డాక్టర్ సంగాల పాల్సన్ రాజ్**
**-చక్కని పాటలతో అలరించిన బ్రదర్ జార్జ్‌బుష్**

**మేడువాయి, ఆగస్టు 24, మనం న్యూస్ :** యేసుక్రీస్తు సీయోను ప్రార్థనా మందిర ఆవరణములో 22 వ వార్షికోత్సవం అభిషిక్తులైన దైవజనులతో కలిసి 40 రోజుల ఉపవాస ప్రార్థన ముగింపు మేడువాయి, భద్రాచలం లో గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరుణపురం డాక్టర్ సంగాల పాల్సన్ రాజు ను పాస్టర్ ఎ నవీన్ లాజరస్, హెప్సిబా ప్రేమతో ఆహ్వానించారు. డాక్టర్ సంగాల పాల్సన్ రాజు, గోపు జయప్రకాశ్ కేక్ కట్ చేశారు. అనంతరం డాక్టర్ సంగాల పాల్సన్ రాజు మాట్లాడుతూ ప్రార్థనా జీవితంతో ప్రతీ ఒక్కటి జయించవచ్చని అన్నారు. 40 రోజుల ఉపవాస ముగింపు కార్యక్రమంలో కుమారుడు, కుమార్తె ను ప్రత్యేకంగా అభిషేకించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థన ద్వారా 5 వేల మందికి పైగా స్వస్థత పొందారు. ప్రతి ఒక్కరి వ్యక్తిగతంగా ప్రార్థన చేశారు. సువార్త గాయకులు బ్రదర్ జార్జిబుష్, డాక్టర్ ప్రమీలా రాణి చక్కని పాటలతో అలరించారు.






## రంగశాయిపేటను అభినవ అభివృద్ధి పేటగా తీర్చిదిద్దుతాం





**వరంగల్, ఆగస్టు 24, మనం న్యూస్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 42వ డివిజన్ రంగశాయిపేటను అభివృద్ధిలో ముందు ఉంచుతామని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. గురువారం రంగశాయిపేటలో 2 కోట్ల 95 లక్షలతో నిధులతో సిసి రోడ్లు, డ్రైనేజీ, ఇతర అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ శంకుస్థాపన చేసారు. రంగశాయిపేట కవిచర్ల క్రాస్ వద్దనున్న ఎల్లమ్మ దేవాలయాన్ని దర్శించుకొని గీత కార్మికులు సంఘ భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వంలో సబ్బండ వర్గాలు సంతోషంగా ఉన్నారని ఎమ్మెల్యే అన్నారు. నేడు 2 కోట్ల 95 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని అందులో భాగంగా మున్నూరు కాపు, గంగపుత్ర, చౌదరి, గౌడ, యాదవ ఇతర కులస్తులకు కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. నాడు రంగశాయిపేట ప్రజలకు తాను మాట ఇచ్చానని ఎన్నికలు ఏవైనా పలితాలేమైన రంగశాయిపేట దత్తత తీసుకొని గొప్పగా అభివృద్ధి చేస్తానని చెప్పానని నేడు ఆ దిశగా సాగుతున్నామని ఎమ్మెల్యే అన్నారు. నేడు శంకుస్థాపన చేసిన 3 కోట్లు కాకుండా అదనంగా 4 కోట్ల రూపాయలు కేటాయించమని అతి



త్వరలో కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే అన్నారు. మునుముందు రంగశాయిపేటను మరింత గొప్పగా అభివృద్ధి చేస్తామని అతి సమీపంలోనే 313 కోట్లతో రింగ్ రోడ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని రంగశాయిపేటను అభినవ అభివృద్ధి పేటగా మారుస్తానని ఎమ్మెల్యే అన్నారు. డివిజన్ ప్రజలందరు అన్ని రకాలుగా బిఆర్ఎస్ పార్టీకి మద్దతుగా ఉండాలని తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గుండు చందన, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ,పిఏసిఎస్ చేర్మెన్ కేడల జనార్ధన్, డివిజన్ అధ్యక్షులు కర్ర కుమార్ ముఖ్య నాయకులు హాజరయ్యారు.

## ధరణి ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించాలి



**కాటారం, ఆగస్టు 24, మనం న్యూస్ :** కాటారం తహసిల్దార్ కార్యాలయంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ట్రెస్సా నాయకులను ధరణి (ఎఫ్‌టిఎస్) ఆపరేటర్లు తమ సమస్యలను సమస్యలను పరిష్కరించాలని ఎఫ్‌టిఎస్ లు జిల్లా నాయకులను గురువారం కోరారు. ట్రెస్సా నాయకులు సానుకూలంగా స్పందించి, ధరణి ఆపరేటర్ల సమస్యలను తమ సంఘం తరఫున ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.

## ఎమ్మెల్యే గండ్రకు శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ గజ్జి రమేష్



**టేకుమట్ల, ఆగస్టు 24, మనం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం ఆరేపల్లి గ్రామ సర్పంచ్ గజ్జి రమేష్ యాదవ్ గురువారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర రమణా రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి భూపాలపల్లికి టిఆర్ఎస్ తరపున ఎమ్మెల్యే టికెట్ వచ్చినందుకు శుభాకాంక్షలు తెలియజేశారు

## స్టేషన్ఘన్పూర్ కాంగ్రెస్ టికెట్ కోసం దరఖాస్తు చేసిన చేపూరి వినోద్



**స్టేషన్ఘన్పూర్, ఆగస్టు 24, మనం న్యూస్ :** స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ టికెట్ కోసం చాగల్లు గ్రామానికి చెందిన చేపూరి వినోద్ దరఖాస్తు చేసుకున్నారు హైదరాబాదులోని గాంధీభవన్లో ఆయన తమ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో ఉంటున్నారని కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశానని నిరుపేదల కోసం అనేక పోరాటాలు చేశానని గ్రామాలలో పార్టీ ప్రతిష్ట కోసం ఎంతో కృషి చేశానని గతంలో గెలిచిన ఎమ్మెల్యేల కోసం నా వంతుగా కృషి చేశానని ఆయన తెలిపారు స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ టికెట్ నాకు అందిస్తే తప్పకుండా గెలుస్తానని టిఆర్ఎస్ పైన ఘన విజయం సాధిస్తామని నిత్యం కార్యకర్తలకు ప్రజలకు పార్టీకి సేవ చేస్తూ ఉంటానని అధిష్టానం నన్ను గుర్తించాలని ఆయన కోరారు.

# మరికాల ఇసుక సొసైటీలో అక్రమాలు

### తహసిల్దార్ కు ఫిర్యాదు చేసిన లక్ష్మీనగరం గిరిజనులు



**వెంకటాపురం నుగూరు, ఆగష్టు 24, మనం న్యూస్ :** మండల పరిధిలోని మరికాల ఇసుక సొసైటీలో గోదావరి లో ఇసుక సేకరణలో అనేక అవకతవకలు జరుగుతున్నాయని పంచాయతీ పరిధిలోని లక్ష్మీనగరం గిరిజనులు ఆరోపించారు. గోదావరి నుండి రేజింగ్ కాంట్రాక్టర్ ఇసుకను నేరుగా టిప్పర్ల ద్వారా తరలిస్తున్నారని వారు ఆరోపించారు. లక్ష్మీ నగరం గ్రామంలో 98 గిరిజన కుటుంబాలు ఉన్నాయని, మా కోసం మరికాల ఇసుక సొసైటీని ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఇసుక సొసైటీ సభ్యులతో సదర్ రేజింగ్ కాంట్రాక్టర్ కుమ్మక్కై ఏదేచ్ఛగా అక్రమాలకు పాల్పడుతూ గోదావరిలో ఇసుకను దోపిడీ చేస్తున్నాడని వారు ఆరోపించారు. మా గిరిజనుల పొట్ట కొడుతూ సదరు కాంట్రాక్టర్ లబ్ధి పొందుతున్నాడని వారు వాపోయారు. కూలి పనుల మీదనే జీవనాధారం సాగిస్తున్న తమకు ఇసుక ర్యాంపుల్లో యంత్రాల వినియోగ కారణంగా తమకు ఉపాధి లేకుండా పోయిందని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక ర్యాంపులు కూలి పనులు లేక తాము బయట పనులకు కూలికి వెళ్లాల్సి వస్తోందని వారు తెలిపారు. బయట ప్రాంతంలో లారీ ఇసుకను లోడింగ్ చేసినందుకు 900 రూపాయలు చెల్లిస్తుండగా, తమకు ఈ ర్యాంపు వద్ద సొసైటీ సభ్యులు, రేసింగ్ కాంట్రాక్టర్ కేవలం 600 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారని వారు వాపోయారు. అదేమని ప్రశ్నిస్తే గ్రామపంచాయతీ అభివృద్ధికి వంద రూపాయలు, గ్రామంలో గుడి నిర్మాణం నిమిత్తం మరో వంద రూపాయలు, ఇతర ఖర్చుల నిమిత్తం వంద రూపాయలు మినహాయిస్తున్నట్లు సొసైటీ సభ్యులు తెలుపుతున్నారని లక్ష్మీనగరం గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనులను దోచుకుంటూ ఇసుకను యదేచ్ఛగా అక్రమ రవాణా చేస్తున్న గిరిజనేతర కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని, అతడికి వత్తాసు పలుకుతున్న సొసైటీ సభ్యులపై సైతం చర్యలు తీసుకోవాలని వారు కోరారు. యంత్రాల ద్వారా ఇసుక ర్యాంపులో యదేచ్ఛగా టిప్పర్ల సహాయంతో తోలుతున్న ఇసుకతోలకాలపై విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని ఈ మేరకు గురువారం వెంకటాపురం తహసిల్దార్ కు లక్ష్మీనగరం గిరిజనులు వినతి పత్రం సమర్పించారు.

## ఎన్ కౌంటర్ల కడియం అభ్యర్థి రావడం తప్ప నియోజక వర్గంలో ఒరిగింది లేదు



వరంగల్ మనం న్యూస్ : బి ఆర్ ఎస్ పార్టీ నుండి చిలిపి పనుల రాజయ్య బదులు ఎన్ కౌంటర్ల కడియం అభ్యర్థి రావడం తప్ప నియోజక వర్గంలో ఒరిగింది లేదు ఘనపూర్ నియోజక వర్గ ప్రజలారా తస్మాత్ జాగ్రత్త అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొలిపాక సతీష్ అన్నారు. కడియం శ్రీహరి మళ్ళీ గెలిస్తే నియోజక వర్గంలో అక్రమ కేసులు అనగాదొక్కడం వంటి కార్యక్రమాలు వారి అనుచరుల భూ కబ్జాలు ఎదురు తిరిగిన వారిని అనగదొక్కడంవంటివి చేస్తారు శ్రీహరి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో 9 సంవత్సరాలు మంత్రి గా ఉండి అలాగే తెలంగాణ రాష్ట్రంలో డిప్యూటీ సీఎం గా ఉండి 4 సంవత్సారాలు విద్యా శాఖ మంత్రి గా ఉన్నప్పుడు కనీసం నియోజక వర్గంలో అడుగు పెట్టింది లేదు అలాగే ఎమ్మెల్సీ గా ఉండి చేసింది ఏమి లేదు ఇప్పుడేమో కొత్తగా మున్సిపాలిటీ ఏర్పాటు చేస్తామని చెప్పడం 2 సంవత్సరాల్లో అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తానని చెప్పడం విడ్డూరం ఘనపూర్ నియోజక వర్గంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని చేయలేదు ఘనపూర్ మండల కేంద్రము లోని ఫ్లై ఓవర్ బ్రిడ్జి నేషనల్ హైవే ఏర్పాటు వల్ల ఘనపూర్ ప్రజల బ్రతుకుల మీద పొట్ట కొట్టింది మీరు కాదా దాదాపు 13సంవత్సారాలు మంత్రి గా ఉండి మీరు చేసిన అభివృద్ధి ఏంటో ప్రజలకు వివరించాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తు న్నా గత ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో మీరు మంత్రి గా ఉండి అభివృద్ధి కంటే ఎక్కువ ఎన్కౌంటర్ చేపించరని మీ నాయకులే చెప్పారు ఇప్పుడు మళ్లీ మీరు ఎమ్మెల్యే గా గెలిస్తే అభివృద్ధి మాట దేవుడెరుగు ప్రతి పక్షాలను గానీ మీకు ఎదురు మాట్లాడిన వారిని అక్రమ కేసులు పెట్టించి కక్ష సాధింపు చర్యలు చేస్తారని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు మీరు ఎప్పుడైనా సామాన్య ప్రజల పేద ప్రజలు కుటుంబాల వారి ఇండ్లల్లో జరిగే శుభ కార్యాల్లో గానీ వేరే ఇతర కార్యక్రమాలకు వెళ్ళారా అని అడుగుతున్నాం కనీసం పార్టీ కార్యకర్తలకు దగ్గరగా తీసుకొని మాట్లాడతారా అని అడుగుతున్నా ఒక నియంత ల వ్యవహరిస్తారని మీరు ఎన్ని జిమ్మిక్కులు చేసినా వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో మరియు ఘనపూర్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మేకల మల్లేశం సంపత్ రెడ్డి..ఓ బి సి సెల్ జిల్లా జాయింట్ కో ఆర్డినేటర్ కోలా శ్రీనివాస్ గౌడ్ కలకొలా రఘు. నీల రాకేష్ జంపాల శ్రీనివాస్. పొన్న శేఖర్.గుర్రం సోమయ్య. యాదగిరి పాల్గొన్నారు .

## రాజయ్య అనుచరులను అవమానపరిస్తే ఊరుకునేది లేదు

**-కడియం శ్రీహరి అధికారులను బెదిరిస్తున్నారు**
**-ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళతాం**
**-జడ్పిటిసి మారపాక రవి**



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 24, మనం న్యూస్ :** స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ శాసనసభ టికెట్టు కడియం శ్రీహరికి అధిష్టానం గుర్తించి రాష్ట్రం ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు అందించారని నియోజకవర్గానికి మొదటిసారిగా వస్తున్న సందర్భంలో నియోజకవర్గంలోని ఎమ్మెల్యేకు గాని, ప్రజాప్రతినిధులకు, ఇతర నాయకులకు చెప్పకుండా వచ్చి ఫ్లెక్సీలలో కనీసం మా ఫోటోలను కూడా పెట్టకుండా సభ నిర్వహించుకున్నారని వేలాది మందిలో కనీసం మా పేరు కూడా తీయలేదని ఇది సరియైన విధానం కాదని ఇది రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళతామని స్టేషన్ ఘన్పూర్ జడ్పిటిసి మారపాక రవి అన్నారు. మండల కేంద్రంలోని బాబు జగ్జీవన్ రాయి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదవులు వస్తూ ఉంటాయి పోతూ ఉంటాయి కానీ ఇక్కడ పని చేస్తున్న నాయకులను గుర్తించకపోవడం సరియైన విధానం కాదని ఆనాడు రాజయ్యకు టికెట్ వస్తే కడియం శ్రీహరి దగ్గరికి వెళ్లి కలిసి ప్రచార సభలలో పాల్గొనే విధంగా మాట్లాడారని కనీసం ఈరోజు ఆయన దగ్గరికి వెళ్లలేదని దళితులంటే ఆయనకు అంత చులకన భావం ఏర్పడిందని అదేవిధంగా ఉన్నతాధికారులను కడియం శ్రీహరి బెదిరిస్తున్నాడని కానీ ఎమ్మెల్యే డిసెంబరు ఆరో తారీఖు వరకు ఉంటారని ప్రతి కార్యక్రమంలో పాల్గొంటారని ఇది కడియం శ్రీహరికి తెలియదా అంటూ ఆయన అన్నారు రాజయ్యను గాని మమ్మల్ని గాని అవమానపరిచే విధంగా చర్యలు ఉంటే రాజయ్య తీసుకునే నిర్ణయానికి మేము ఆయనతో కట్టుబడి ఉంటామని వారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జడ్పీటీసీలు ఎంపీపీలు ఐదు మండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# శివనగర్ ప్రజల రుణం తీర్చుకుంటా





**- శివనగర్ ప్రాంతానికి పెద్దపీట**
**- 2 కోట్ల 83 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**

**వరంగల్ శివనగర్, ఆగస్టు 24, మనం న్యూస్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని శివనగర్ అభివృద్ధికి పెద్ద పీట వేస్తామని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు శివనగర్ వందన స్కూల్ దగ్గర కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి ఆధ్వర్యంలో సిఎంఏ నిధుల నుండి 2 కోట్ల 83 లక్షల నిధులతో సిసి రోడ్లు, డ్రైనేజీ, ఇతర అభివృద్ధి పనులకు గురువారం ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మునుపెన్నడూ చూడని విదంగా శివనగర్ అభివృద్ధి చేశామని ముంపు నివారణ చర్యలో బాగంగా 43 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మించామని నేడు 2 కోట్ల 83 లక్షల వ్యయంతో సిసి రోడ్లు, డ్రైనేజి మరియు ఇతర అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. శివనగర్ కు తాను ఎప్పుడు పెద్ద పీట వేస్తానని శివనగర్ ప్రజలకు రుణ పడి ఉన్నానని అభివృద్ధి చేసి ఈ ప్రాంత ప్రజల రుణం తీర్చుకుంటానని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి, డివిజన్ అధ్యక్షులు పగడాల సతీష్, అభినాష్, ఇందిరా, మహేందర్, ప్రభాకర్, సాంబయ్య, అక్షిత్,విజయ, విద్యాసాగర్, సోమలక్ష్మి, ఉమ, అశోక్ రెడ్డి, తిరుపతి, రవి చందర్, శివలింగ, కృష్ణ, నరేందర్, సంధ్య, జనార్దన్, మంజుల, భాగ్యలక్ష్మి, నవ్య తదితరులు పాల్గొన్నారు.

# అటుకులు తిన్నోడు లక్షల కోట్లకు యజమాని ఎలా అయ్యాడు ?

**-ఎమ్మెల్యేలు ఈటెల రాజేందర్, రఘునందన్ రావు**



**స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 24, మనం న్యూస్ :** నాడు తెలంగాణ ఉద్యమ సమయంలో అటుకులు, మురమురాలు తిని నీళ్లు తాగి పన్న కెసిఆర్ నేడు లక్షల కోట్లకు యజమాని ఎలా అయ్యాడని హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్, దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు ప్రశ్నించారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలో గురువారం బిజెపి బూత్ మేళ ఈ కార్యవర్గ సభ్యుడు ఏపీ జితేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈటెల మాట్లాడుతూ చరిత్ర ఉన్న పార్టీ కి పర్సనాలిటీ లు అవసరం లేదని దానికి ఉదాహరణ నేను అన్నారు. గతంలో ఇదే నియోజకవర్గంలో గొప్ప నాయకుడు అనుకున్న వ్యక్తిని మట్టి కరిపించారు అన్నారు. కేసీర్ ఏలుబడిలో ఆయన చెప్పిందే వేదం తప్ప ఎదురించే ధైర్యం పార్టీలో ఎవరికీ లేదన్నారు. ఆంధ్ర పాలకుల వల్లనే నీళ్లు, నిధులు, ఉద్యోగాలు రాలేదని వాళ్ళ అబ్బా సొమ్ము కాదని చెప్పిన కేసీర్ ఈరోజు అధికారం కోసం డబ్బు సంచులు పంపిస్తున్నాడు అని ప్రశ్నించారు. హుజురాబాద్ ఎన్నికల్లో ఇంటికి 6 వేలు, దళిత బందు ఇచ్చినా పైసలు ఇవ్వని బీజేపీ ని గెలిపించాలని గుర్తు చేశారు. మంత్రి కేసీఆర్ పార్టీ అకౌంట్ లో రూ. 850 కోట్లు ఉన్నాయని చెప్పాడు, అవి ఎలా వచ్చాయో రాష్ట్ర ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. దేశంలో అన్ని పార్టీలకు నన్ను నాయకునిగా చేయండి, మీకు ఖర్చు పెడతా అన్న విషయంపై ప్రతి చోట చర్చ జరగాలి అన్నారు.దళిత ముఖ్యమంత్రి దేవుడు ఎరుగు 15 శాతం ఉన్న దళితులలో 11 శాతం ఉన్న మాదిగలకు ఎన్ని పదవులు ఇచ్చారు. ఒక్క శాతం ఉన్న కులానికి ఎన్ని పదవులు ఉన్నాయి మాదిగ బిడ్డలకు ఒక్క మంత్రి పదవి ఇవ్వని కేసీర్ ను బొంద పెట్టాలి అని పిలుపునిచ్చారు.

మోడీ ప్రపంచంలోకి ఎక్కడికి వెళ్లినా దేశ గౌరవాన్ని కాపాడుతున్నారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే అన్నీ స్కాములే, ఏ స్కాములు లేకుండా పాలిస్తున్న పార్టీ బీజేపీ నే కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు మోడీ ని ఆదరిస్తున్నారు. దశబ్ది ఉత్సవాళ పేరిట గ్రామాలలో డబ్బులు వసూలు చేసుకుని దావత్ లు ఇచ్చారని ఆరోపించారు. ధరణి వచ్చిన తర్వాత లక్షల కోట్ల విలువైన భూములని చెరబట్టాడు అని ఆరోపించారు. విశ్వనగరం హైదరాబాద్ లో మహిళల పై అఘాయిథ్యాలు జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. ఈ ప్రభుత్వం ఇలానే కొనసాగుతే రాష్ట్రం వాళ్ళకాడు అవుతుంది ప్రజలు మేల్కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ బూత్ మేళాలో స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ ఇంచార్జి మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్, మాజీ మంత్రి గుండె విజయ రామారావు, కర్ణాటక ఎమ్మెల్యే ఎంఆర్ పాటిల్, సాంబయ్య, దశమంత రెడ్డి, గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, అంజిరెడ్డి, బొజ్జపల్లి సుభాష్, మాదాసు వెంకటేష్, చిలకా విజయరావ్, అంజిరెడ్డి, నవీన్ రెడ్డి, ప్రదీప్. రవి తదితరులు పాల్గొన్నారు.

# గట్ల నర్సింగాపూర్ వాసి అనుమానస్పద మృతి



భీమదేవరపల్లి మండలంలోని గట్ల నర్సింగాపూర్ గ్రామానికి చెందిన నీలిగొండ వీరాంజన్ తండ్రి పేరు ఎల్లయ్య, వయసు 32 సంవత్సరాలు, కులము మంగళి,వృత్తి, గట్ల నర్సింగాపూర్ గ్రామం కు చెందిన వీరాంజన్ వాళ్ల అమ్మ నాన్న ఊరెళ్ళి ఇంటికి తిరిగివచ్చి తలుపు తీసి చూసేసరికి తన కుమారుడు ఇంటి దూలానికి ఉరేసుకొని అనుమానస్పదంగా చనిపోయి ఉన్నాడు. క్రింద రక్తపు మరకలు, కాళ్లకు రక్తం మరకలు ఉన్నాయి ఇట్టి కేసును తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని ఎస్సై సాయి బాబు పేర్కొన్నారు.

## కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ లో చేరిక



**వరంగల్ టౌన్, ఆగస్టు 24, మనం న్యూస్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 41 వ డివిజన్ కాంగ్రెస్ కు చెందిన మాలిక్, సోహెల్, ముక్తిర్ 'ఓ' సిటీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యక్రమంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ మైనారిటీ నాయకులు ఫిరోజ్ తదితరులు హాజరయ్యారు

## ఇద్దరు కబ్జారాయుళ్ళపై పీడీ యాక్ట్ నమోదు



**వరంగల్, ఆగస్టు 24, మనం న్యూస్ :** కబ్జారాయుళ్ళ ఆగడాల కట్టడికై పోలీసులు తీసుకుంటున్న చర్యల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మరో ఇద్దరు కబ్జారాయుళ్ళపై వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ పీడీ యాక్ట్ ఉత్తర్వులు జారీచేసారు. వివరాల్లోకి వెళితే ఏనుమాములలో నివాసం వుంటున్న జన్ను అనిల్ తోపాటు, గీసుగొండ మండలం కీర్తినగర్ ప్రాంతానికి చెందిన వాడు ప్రస్తుతం హనుమకొండ కుమార్‌పల్లి లో నివాసం వుంటున్న పోలెపాక విజయ్ పై ఇంతేజార్‌గంజ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, మిల్స్ కాలనీ ఇన్స్పెక్టర్ సురేష్ హైదరాబాద్ లోని చర్లపల్లి కారాగారంలో జైలర్ సమక్షంలో పోలీస్ కమిషనర్ జారీచేసిన పీడీ యాక్ట్ ఉత్తర్వులను అందజేసారు. పీడీ యాక్ట్ అందుకున్న నిందితులు ఖాళీ స్థలాలపై కన్నేసి తప్పుడు ధృవపత్రాలను సృష్టించి వాటి ద్వారా అసలు స్థల యజమానులను బెదిరిస్తూ భూ కబ్జాలకు పాల్పడటంతో పాటు ఇబ్బందులకు గురిచేసేవారు. ఈ తరహాలో నిందితుల్లో జన్ను అనిల్ పై ఇంతేజార్‌గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు కేసులు నమోదు కాగా, పోలెపాక సంజీవ్ పైన మీల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు కేసులు నమోదు కాబడ్డాయి. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో స్థలాలపై కన్నేసి వాటిని కబ్జాలకు పాల్పడేవారిపై కఠినంగా వ్యవహరించడంతో పాటు వారిపై పీడీ యాక్ట్ నమోదు చేయబడుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ భూకబ్జాదారులను హెచ్చరించారు.

## ఎమ్మెల్యే నరేందర్ కు శుభాకాంక్షలు తెలిపిన మాజీ కుడా చేర్మెన్



**వరంగల్ శివనగర్, ఆగస్టు 24, మనం న్యూస్ :** బిఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు వరంగల్ తూర్పు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ని రెండవ సారి ప్రకటించిన సందర్భంగా శివనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ కుడా చైర్మేన్ మర్రి యాదవ రెడ్డి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కృతజ్ఞతలు తెలిపారు